సాక్షి సంగారెడ్డి

సోమవారం, 7, ఆగస్టు, 2023



తిగుల్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



హుస్నాబాద్‌లో అమరవీరుల స్తూపం

న్యూస్‌రీల్

మంత్రి కేటీఆర్‌ను కలిసిన నీలం మధు



మంత్రి కేటీఆర్‌తో మాట్లాడుతున్న నీలం

పటాన్‌చెరు టౌన్: బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత నీలం మధు శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్‌తో కలిసి ఆదివారం హైదరాబాద్ అసెంబ్లీలో మంత్రి కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా మియాపూర్ నుంచి ఇస్నాపూర్ వరకు మెట్రో రైల్‌ను పొడిగించడంతో పాటు రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తున్న మంత్రి కేటీఆర్ కృషి మరువలేనిదని తెలిపారు.

కేంద్ర మంత్రిని కలిసిన 'భెల్' నాయకులు



కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న భెల్ కార్మిక సంఘం నాయకులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కేంద్రీయ విద్యాలయాన్ని భెల్ కాలనీలో ఏర్పాటు చేయాలని భెల్ కార్మిక సంఘం కోరింది. ఈ మేరకు కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని ఆదివారం భెల్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో భెల్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి రాజకుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కేంద్రీయ విద్యాలయాన్ని భెల్ కాలనీలో ఏర్పాటు చేసేలా కృషి చేయాలని కిషన్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. లేనిపక్షంలో నూతన కేంద్రీయ విద్యాలయ పాఠశాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ విషయంపై కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు. కార్యక్రమంలో బీఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మల్లేశం, భెల్ కార్మిక సంఘం నాయకులు విజయ్ కుమార్, కుమారస్వామి, రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సురభి వాణీదేవి

రామచంద్రాపురం (పటాన్‌చెరు): బ్రాహ్మణుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ సురభి వాణీదేవి అన్నారు. ఆదివారం రామచంద్రాపురంలో జరిగిన బ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ కలిసికట్టుగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. బ్రాహ్మణులు అందరూ ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. రిజర్వేషన్ సౌకర్యం లేకపోవడంతో చాలామంది పేద బ్రాహ్మణ పిల్లలు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలకు అండగా ఉండి వారి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్ పాండే, బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు రామారావు దేశ్ పాండే, స్థానిక బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

అఖండ బిల్వార్చన

సంగారెడ్డి మున్సిపాలిటీ: సంగారెడ్డి లోని కొత్త బస్టాండ్ ఎదురుగా గల భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో ఆదివారం సామూహిక అఖండ బిల్వార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శివకాంత్ స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వెన్న చక్రేశ్వర్, మనోహర్, సంగమేశ్వర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాదం అందించారు.

మెతుకు బిడ్డ.. మరువదు ఈ గడ్డ



ఎర్ర రుమాలు చుట్టి, కర్ర చేతబట్టి ఆయన ఆడే ఆట, పాడే పాటకు జనం తన్మయత్వం పొందేవారు.. వెన్నులో తూటా ఉన్నా.. తన పాటలు, మాటలు తూటాల్లా ప్రజలను చైతన్యం పరిచాయి. తెలంగాణ ఉద్యమాన్ని ఉగ్రూతలూగించాయి. ఎన్నో ప్రజాపోరాటాలతో స్ఫూర్తి నింపిన ఆ ప్రజాగానం మూగబోయింది. ఆదివారం గద్దర్ మృతి చెందారన్న వార్త విని మెతుకుసీమలో విషాదం అలుముకుంది.

గద్దర్ మృతితో శోకసంద్రంలో ఉమ్మడి మెదక్ జిల్లా



దుబ్బాక పర్యటనలో గద్దర్(ఫైల్)

దుబ్బాకటౌన్: గద్దర్‌తో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గాయకులు, పీపుల్స్‌వార్ (మావోయిస్టు) సానుభూతిపరులు, పలు సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయనతో ఉమ్మడి జిల్లాకు విడదీయరాని అనుబంధాన్ని గుర్తుచేసుకుంటున్నారు. మంటల్లో మాడిపోతిరా.. నా బిడ్డల్లారా.. మా భూమి మాకేనని జంగుచేస్తిరా నా బిడ్డల్లారా.. ఉరికొయ్యలకు.. ఊయలలయితిరా నా బిడ్డల్లారా..., అమ్మా తెలంగాణమా ఆకలి కేకల గానమా..., పొడుస్తున్న పొద్దుమీద పోరు తెలంగాణమా.. అంటూ గద్దర్ తన పాటలతో విప్లవోద్యమాల పురిటిగడ్డ దుబ్బాక ప్రాంతంలో హల్‌చల్ చేశారు. వందలాది పోరుబిడ్డలను ఉద్యమానికి అందించిన దుబ్బాక గడ్డ అంటే తనకెంతో ఇష్టమని ఆయన ఇక్కడ పర్యటించినప్పుడు పలుమార్లు ప్రస్తావించారు. ఈ గడ్డ మీద పుట్టినోళ్లు చాలా అదృష్టవంతులని, ఎందరో గొప్పోళ్లు అయినరు అని పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టు పార్టీ కేంద్రకమిటీ నాయకుడు సోలిపేట కొండల్‌రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొనడానికి చిట్టాపూర్‌కు వచ్చిన సందర్భంలో తేనెటీగలు దాడిచేశాయి. ఈ సంఘటనను గద్దర్ చాలాసార్లు గుర్తు చేసేవారు. ఆరేళ్ల క్రితం దుబ్బాకకు వచ్చి రెండు రోజులు ఇక్కడే ఉన్నారు. సీఎం చదివిన బడి, డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. అంతేకాకుండా విప్లవోద్యమం, తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి గురించి తెలుసుకుంటూ తన పాటలతో హోరెత్తించారు. చిన్నపిల్లలు, కార్మికులతో ముచ్చటిస్తూ సరదాగా గడిపారు. లచ్చపేటలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డిలతో కలిసి అంబేడ్కర్, భాగ్యరెడ్డివర్మ విగ్రహాల ఆవిష్కరణలో గద్దర్ పాల్గొన్నారు. ఆయన వచ్చిన సమయంలో స్థానికులు సెల్ఫీలు దిగడానికి ఎగబడేవారు.

నర్సాపూర్ ఎన్‌కౌంటర్ సమయంలో..

నర్సాపూర్: ఎన్‌కౌంటర్లు జరిగినపుడు గద్దర్ పలుమార్లు నర్సాపూర్‌కు వచ్చారు. 1997 ఫిబ్రవరిలో ప్రస్తుత గుమ్మడిదల్ల మండలంలోని ప్యారానగర్ గ్రామ పరిధి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పీపుల్స్‌వార్ గ్రూపు హైదరాబాద్ నగర కమిటీ నాయకులు గోరంట్ల రామేశ్వర్, మజ్జిగరాజులు మృతి చెందారు. వారి మృతదేహాలను పోలీసులు నర్సాపూర్‌లో దహనం చేసేందుకు ప్రయత్నించగా గద్దర్ వచ్చి అడ్డుకున్నారు. ఇదిలాఉండగా అదే సంవత్సరం మార్చి నెలలో ప్రస్తుత గుమ్మడిదల్ల మండలం లక్ష్మాపూర్ గ్రామ పరిధిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు పీపుల్స్‌వార్ నక్సలైట్లు చనిపోయారు. వారిలో పీపుల్స్‌వార్ రాష్ట్ర కమిటీ నాయకుడు దామోదర్‌రెడ్డి ఉన్నారు. అక్కడికి గద్దర్ వచ్చి మృతదేహాలను వారి కుటుంబీకులకు అప్పగించారు.

జగదేవ్‌పూర్ ధూంధాంకు..

జగదేవ్‌పూర్(గజ్వేల్): గద్దర్‌కు జగదేవ్‌పూర్ ఉమ్మడి మండలంతో అనుబంధం ఉంది. చాలా గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఎర్రవల్లి, చేబర్తి, తిగుల్ గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ, ఆవిష్కరణల కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కొండపోచమ్మ ఆలయాన్ని సందర్శించి అమ్మవారిపై పాటలు పాడి హల్‌చల్ చేశారు. అలాగే తెలంగాణ రావాలని అమ్మవారికి ముడుపు కట్టారు. జగదేవ్‌పూర్‌లో తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన ధూంధాంకు హాజరై పాటలు పడారు.

హుస్నాబాద్ బహిరంగ సభలో..

హుస్నాబాద్‌రూరల్: ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతి హుస్నాబాద్ ప్రాంత ప్రజలను తీవ్రంగా కలచివేసింది. 1990 అప్పటి పీపుల్స్‌వార్ జిల్లా కార్యదర్శి సందె రాజమౌళి అలియాస్ ప్రసాద్, హుస్నాబాద్ దళనాయకుడు కొడముంజ ఎల్లయ్య అలియాస్ భూపతి ఆధ్వర్యంలో ఆసియాలోనే రెండో ఎత్తైన అమరవీరుల స్థూపం నిర్మించారు. అక్టోబర్ 25న ఆవిష్కరణకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. తహసీల్దార్ విద్యుత్‌శాఖ ఏఈ, మరో అధికారిని పీపుల్స్‌వార్ కిడ్నాప్ చేయడంతో స్థూపం ఆవిష్కరణకు సర్కార్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆవిష్కరణ అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో గద్దర్ పాటలతో పల్లె ప్రజలను చైతన్య పరిచాడు. మీర్జాపూర్‌లో గాయకుడు నేర్నాల కిశోర్ ఏర్పాటు చేసిన ధూం ధాంకు హాజరై పీపుల్స్‌వార్ సానుభూతిపరులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనేలా చైతన్యం తీసుకొచ్చారు.



కొండ పోచమ్మ ఆలయంలో పూజలు

గజ్వేల్ మట్టి పరిమళం

గజ్వేల్: గజ్వేల్ నియోజకవర్గం ఆది నుంచి ప్రజా ఉద్యమాలకు అడ్డా. కళలకు ప్రసిద్ధి అయిన ఈ ప్రాంతంలో గద్దర్ జన్మించాడు. తూప్రాన్‌లో పుట్టిన ఆయన పీడితుల గొంతుకగా మారి ప్రజా ఉద్యమాలకు బాసటగా నిలిచారు. 1978–80లో ప్రజ్ఞాపూర్‌కు చెందిన బీ.నర్సింగరావు నిర్మించిన 'మా భూమి' చిత్రంలో గద్దర్ పాడిన 'బండెనక బండి కట్టి... పదహారు బండ్లు కట్టి...ఏ బండ్లె పోతవ్ కొడుకో నైజాం సర్కారోడా' అప్పట్లో పెను సంచలనం సృష్టించింది. అప్పటికే నర్సింగరావు కుటుంబంతో స్నేహం కలిగి ఉన్న గద్దర్ తరచూ గజ్వేల్‌కు వస్తూ ఉండేవారు. 1986లో రాడికల్ విద్యార్థి సంఘం సభకు గద్దర్ హాజరయ్యారు. 1994లో గజ్వేల్ వేదికగా వర్కింగ్ జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో 'జనం–జర్నలిస్టులు' పేరుతో నిర్వహించిన భారీ సభలో పాల్గొని గద్దర్ పీడిత ప్రజల గొంతకయ్యారు. ఈ సభపై అప్పటి ప్రభుత్వం నిషేధం విధించినా...హైకోర్టును ఆశ్రయించి అనుమతి తెచ్చుకొని నిర్వహించారు. దీని తర్వాత కూడా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన ఎన్నో సభలో ఆయన పాల్గొని ఉద్యమ భావజాలన్ని, పోరాడేతత్వాన్ని విస్తరింపజేశారు.

తూప్రాన్‌కు ఎత్తిపోతల కోసం పట్టు

గద్దర్ తన జన్మనిచ్చిన గజ్వేల్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చారు. సాగునీటి సమస్యతో అల్లాడుతున్న ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని డిమాండ్ చేశారు. 2014లో టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత హల్దీ వాగును తూప్రాన్ పెద్దచెరువుతో అనుసంధానం చేసేలా ఎత్తిపోతల పథకం మంజూరు చేయాలని ప్రభుత్వానికి విన్నవించారు. మంత్రి హరీశ్‌రావు ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి రూ.3.61కోట్లు మంజూరు చేయించి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయించడమే కాకుండా గద్దర్ చేతుల మీదుగానే ప్రారంభింపజేశారు. తూప్రాన్ పట్టణంపై 'మై విలేజ్ ఆఫ్టర్ సిక్టీ ఇయర్స్' పేరుతో పుస్తక రచన చేశారు.

రైల్వే ప్రయాణికులకు అమృత్ సేవలు



జహీరాబాద్‌లో రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ బీబీపాటిల్, పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్ మంజూశ్రీ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి తదితరులు

- వర్చువల్ ద్వారా పనులకు పీఎం మోదీ శంకుస్థాపన
- జహీరాబాద్‌లో ఎంపీ బీబీ పాటిల్..
- పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్ మంజూశ్రీ, బీజేపీ నాయకులు

జహీరాబాద్: రైల్వే ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని ఎంపీ బీబీ పాటిల్, జెడ్పీ చైర్‌పర్సన్ మంజూశ్రీ తెలిపారు. ఆదివారం స్థానిక రైల్వే స్టేషన్‌లో అమృత్ పథకం కింద మంజూరైన రూ.24కోట్ల అభివృద్ధి పనులను ఎంపీ బీబీపాటిల్ ప్రారంభించారు. అంతకు ముందు ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ ద్వారా బటన్ నొక్కి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా రైల్వే స్టేషన్లను అభివృద్ధి పరిచి ఉత్తమ సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జహీరాబాద్ రైల్వేస్టేషన్‌కు కేటాయించిన నిధులతో త్వరలో పనులను చేపడతామన్నారు. బోధన్–బీదర్ రైల్వే లైన్, జహీరాబాద్ నుంచి సదాశివపేట, సంగారెడ్డి, పటాన్‌చెరుల మీదుగా సికింద్రాబాద్‌కు కొత్త రైల్వే లైన్ల ఏర్పాటు విషయమై రాష్ట్ర ప్రభుత్వం తరఫున కోరామన్నారు. హైదరాబాద్–ముంబాయిల మధ్య జహీరాబాద్ మీదుగా బుల్లెట్ రైలును నడిపించే విషయమై ప్రతిపాదన ఉందని, ఇందుకు సంబంధించి డీపీఆర్ పనులు జరుగుతున్నాయని అన్నారు. అలాగే కొత్తగా ఏర్పాటవుతున్న నిమ్జ్ ప్రాజెక్టుకు సైతం బుల్లెట్ రైలు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం నరేంద్రమోదీ ప్రసంగాన్ని ఎల్ఈడీల ద్వారా ప్రదర్శించారు. సభికులు మోదీ ప్రసంగాన్ని ఆసక్తితో విన్నారు. కార్యక్రమంలో డీఆర్‌యూసీ మెంబర్ షేక్ ఫరీద్, జడ్ఆర్‌యూసీ మెంబర్ కాశీనాథ్, డీసీసీబీ మాజీ చైర్మన్ ఎం.జైపాల్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, రైల్వే సీనియర్ విడిజనల్ ఇంజనీర్ కేకేవీ గుప్తా, అడిషనల్ డివిజనల్ ఇంజనీర్ భిక్షపతి, సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, ఆత్మ చైర్మన్ పెంటారెడ్డి, బీజేపీ నాయకులు మురళీ యాదవ్, రాంచందర్ రాజనర్సింహ, సుధీర్‌కుమార్, బీఆర్‌ఎస్ నేతలు పాల్గొన్నారు.

పరుగు సంబురం



హాఫ్ మారథాన్‌లో మాట్లాడుతున్న మంత్రి హరీశ్ రావు





పరుగు తీస్తున్న రన్నర్స్

అట్టహాసంగా హాఫ్ మారథాన్ రన్

- సిద్దిపేట రంగనాయక్ సాగర్ వేదికగా నిర్వహణ
- ప్రారంభించిన మంత్రి హరీశ్‌రావు
- ఐదు వేలకు పైగా పాల్గొన్న రన్నర్లు

సిద్దిపేటకమాన్, చిన్నకోడూర్(సిద్దిపేట): జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు సిద్దిపేట వేదిక అయిందని, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన పట్టణంలో హాఫ్ మారథాన్ రన్‌ను నిర్వహించడం సంతోషంగా ఉందని ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. జిల్లా పోలీసు శాఖ, రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నుంచి 21కే, రంగనాయక్ సాగర్ ప్రాజెక్ట్ పై 10కే, 5కే రన్ పోటీలను సీపీ శ్వేతతో కలిసి మంత్రి హరీశ్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. పెద్ద పెద్ద పట్టణాల్లో మాత్రమే జరిగే హాఫ్ మారథాన్ రన్ నేడు సిద్దిపేటలో నిర్వహించడం గొప్ప విషయమన్నారు. అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసుకున్నామని, రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్, వాలీబాల్, ఫుట్‌బాల్ పోటీల సెలెక్షన్స్‌తో పాటు జాతీయ స్థాయిలో హ్యాండ్ బాల్ పోటీలకు సిద్దిపేట వేదిక అయిందన్నారు. హాఫ్ మారథాన్‌లో 5వేల మందికి పైగా పాల్గొనడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. ప్రతీ ఏటా ఆగస్టు 6న సిద్దిపేటలో ఈ రన్‌ను నిర్వహిస్తామని మంత్రి ప్రకటించారు. ఈ రన్‌లో ఎక్కడా కూడా ప్లాస్టిక్ వినియోగించలేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నుంచి 100కే రన్ చేసిన శ్రీకాంత్‌ను, హైదరాబాద్ నుంచి 100కిలో మీటర్ల సైక్లింగ్ చేస్తూ సిద్దిపేటకు వచ్చిన డాక్టర్ నాగలక్ష్మిని మంత్రి సన్మానించి, రన్‌లో పాల్గొన్న విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ రన్‌కు నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రతినిధులు సీఎస్ఆర్, యూనియన్ బ్యాంక్ వారు సహకారం అందించినట్లు తెలిపారు. ఒక కాలు లేకున్నా ఆర్యా, పవన్ హైదరాబాద్ నుంచి సిద్దిపేటకు సైక్లింగ్ చేస్తూ రాగా, 21కే విభాగంలో రెండు కళ్లు కనబడని ఒక అంధుడు మహిళ సహకారంతో రన్‌ను పూర్తి చేశాడు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ఒక్కో మొక్క పంపిణీ చేశారు. ప్రాజెక్ట్ వద్ద ఏర్పాటు చేసిన స్టేజీపై సీపీ, అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్‌తో పాటు ప్రముఖులు చేసిన జుంబా డ్యాన్స్ ఆకట్టుకుంది. అనంతరం జిల్లాకు కేటాయించిన పదిహేను 108 అంబులెన్స్‌లను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ రఘురాం, న్యాయమూర్తులు భవాని, మిలింద్‌కాంబ్లి, చందన, జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మచ్చ విజిత, ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, మాణిక్యరెడ్డి, పాల సాయిరాం, డీఎంహెచ్ఓ కాశీనాథ్, రన్నర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాజు, అధికారులు పాల్గొన్నారు.

పేదల నడ్డి విరుస్తున్న కేంద్రం

- మోదీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడదాం: ఏఐటీయూసీ

కొండాపూర్(సంగారెడ్డి): క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ప్రసాద్‌లు పిలుపునిచ్చారు. తొమ్మిదేళ్ల మోదీ ప్రభుత్వ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఈ నెల 9, 10 తేదీల్లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మహాపడావ్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఆదివారం సంగారెడ్డిలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు అమ్మేస్తోందని మండిపడ్డారు. డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచిందన్నారు. కార్మిక సంక్షేమం కోసం గతంలో చేసిన తీర్మానాలన్నీ చిత్తు కాగితాలుగా మారిపోతున్నాయన్నారు. మోదీ విధానాలకు వ్యతిరేకంగా సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట జరిగే మహాపడావ్ కార్యక్రమంలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు పాల్గొన్నారు .



కొండాపూర్ (సంగారెడ్డి): జయ శంకర్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న తారా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి

తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి వేడుకలు ఆదివారం జిల్లాలో ఘనంగా జరిగాయి. ఊరూరా ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. జయ శంకర్ సార్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా వక్తలు పిలుపునిచ్చారు.

సాక్షి సంగారెడ్డి

సోమవారం । 7 । ఆగస్టు । 2023



తిగుల్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



హుస్నాబాద్‌లో అమరవీరుల స్తూపం

న్యూస్‌రీల్

మంత్రి కేటీఆర్‌ను కలిసిన నీలం మధు



మంత్రి కేటీఆర్‌తో మాట్లాడుతున్న నీలం

పటాన్‌చెరు టౌన్: బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత నీలం మధు శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్‌తో కలిసి ఆదివారం హైదరాబాద్ అసెంబ్లీలో మంత్రి కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా మియాపూర్ నుంచి ఇస్నాపూర్ వరకు మెట్రో రైల్‌ను పొడిగించడంతో పాటు రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తున్న మంత్రి కేటీఆర్ కృషి మరువలేనిదని తెలిపారు.

కేంద్ర మంత్రిని కలిసిన 'భెల్' నాయకులు



కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న భెల్ కార్మిక సంఘం నాయకులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కేంద్రీయ విద్యాలయాన్ని భెల్ కాలనీలో ఏర్పాటు చేయాలని భెల్ కార్మిక సంఘం కోరింది. ఈ మేరకు కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని ఆదివారం భెల్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో భెల్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి రాజకుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కేంద్రీయ విద్యాలయాన్ని భెల్ కాలనీలో ఏర్పాటు చేసేలా కృషి చేయాలని కిషన్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. లేనిపక్షంలో నూతన కేంద్రీయ విద్యాలయ పాఠశాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ విషయంపై కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు. కార్యక్రమంలో బీఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మల్లేశం, భెల్ కార్మిక సంఘం నాయకులు విజయ్ కుమార్, కుమారస్వామి, రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సురభి వాణిదేవి

రామచంద్రాపురం (పటాన్‌చెరు): బ్రాహ్మణుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ సురభి వాణిదేవి అన్నారు. ఆదివారం రామచంద్రాపురంలో జరిగిన బ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ కలిసికట్టుగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. బ్రాహ్మణులు అందరూ ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. రిజర్వేషన్ సౌకర్యం లేకపోవడంతో చాలామంది పేద బ్రాహ్మణ పిల్లలు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలకు అండగా ఉండి వారి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్ పాండే, బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు రామారావు దేశ్ పాండే, స్థానిక బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

అఖండ బిల్వార్చన

సంగారెడ్డి మున్సిపాలిటీ: సంగారెడ్డి లోని కొత్త బస్టాండ్ ఎదురుగా గల భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో ఆదివారం సామూహిక అఖండ బిల్వార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శివకాంత్ స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వెన్న చక్రేశ్వర్, మనోహర్, సంగమేశ్వర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాదం అందించారు.

మెతుకు బిడ్డ.. మరువదు ఈ గడ్డ

గద్దర్ మృతితో శోకసంద్రంలో ఉమ్మడి మెదక్ జిల్లా

ఎర్ర రుమాలు చుట్టి, కర్ర చేతబట్టి ఆయన ఆడే ఆట, పాడే పాటకు జనం తన్మయత్వం పొందేవారు.. వెన్నలో తూటా ఉన్నా.. తన పాటలు, మాటలు తూటాల్లా ప్రజలను చైతన్యం పరిచాయి. తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతలూగించాయి. ఎన్నో ప్రజాపోరాటాలతో స్ఫూర్తి నింపిన ఆ ప్రజాగానం మూగబోయింది. ఆదివారం గద్దర్ మృతి చెందారన్న వార్త విని మెతుకుసీమలో విషాదం అలుముకుంది.



దుబ్బాక పర్యటనలో గద్దర్(ఫైల్)

దుబ్బాకటౌన్: గద్దర్‌తో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గాయకులు, పీపుల్స్‌వార్ (మావోయిస్టు) సానుభూతిపరులు, పలు సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయనతో ఉమ్మడి జిల్లాకు విడదీయరాని అనుబంధాన్ని గుర్తుచేసుకుంటున్నారు. మంటల్లో మాడిపోతిరా.. నా బిడ్డల్లారా.. మా భూమి మాకేనని జంగుచేస్తిరా నా బిడ్డల్లారా.. ఉరికొయ్యలకు.. ఊయలలయితిరా నా బిడ్డల్లారా..., అమ్మా తెలంగాణమా ఆకలి కేకల గానమా..., పొడుస్తున్న పొద్దుమీద పోరు తెలంగాణమా.. అంటూ గద్దర్ తన పాటలతో విప్లవోద్యమాల పురిటిగడ్డ దుబ్బాక ప్రాంతంలో హల్‌చల్ చేశారు. వందలాది పోరుబిడ్డలను ఉద్యమానికి అందించిన దుబ్బాక గడ్డ అంటే తనకెంతో ఇష్టమని ఆయన ఇక్కడ పర్యటించినప్పుడు పలుమార్లు ప్రస్తావించారు. ఈ గడ్డ మీద పుట్టినోళ్లు చాలా అదృష్టవంతులని, ఎందరో గొప్పోళ్లు అయినరు అని పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టు పార్టీ కేంద్రకమిటీ నాయకుడు సోలిపేట కొండల్‌రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొనడానికి చిట్టాపూర్‌కు వచ్చిన సందర్భంలో తేనెటీగలు దాడిచేశాయి. ఈ సంఘటనను గద్దర్ చాలాసార్లు గుర్తు చేసేవారు. ఆరేళ్ల క్రితం దుబ్బాకకు వచ్చి రెండు రోజులు ఇక్కడే ఉన్నారు. సీఎం చదివిన బడి, డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. అంతేకాకుండా విప్లవోద్యమం, తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి గురించి తెలుసుకుంటూ తన పాటలతో హోరెత్తించారు. చిన్నపిల్లలు, కార్మికులతో ముచ్చటిస్తూ సరదాగా గడిపారు. లచ్చపేటలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డిలతో కలిసి అంబేడ్కర్, భాగ్యరెడ్డివర్మ విగ్రహాల ఆవిష్కరణలో గద్దర్ పాల్గొన్నారు. ఆయన వచ్చిన సమయంలో స్థానికులు సెల్ఫీలు దిగడానికి ఎగబడేవారు.

నర్సాపూర్ ఎన్‌కౌంటర్ సమయంలో..

నర్సాపూర్: ఎన్‌కౌంటర్లు జరిగినపుడు గద్దర్ పలుమార్లు నర్సాపూర్‌కు వచ్చారు. 1997 ఫిబ్రవరిలో ప్రస్తుత గుమ్మడిదల్ల మండలంలోని ప్యారానగర్ గ్రామ పరిధి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పీపుల్స్‌వార్ గ్రూపు హైదరాబాద్ నగర కమిటీ నాయకులు గోరంట్ల రామేశ్వర్, మజ్జిగరాజులు మృతి చెందారు. వారి మృతదేహాలను పోలీసులు నర్సాపూర్‌లో దహనం చేసేందుకు ప్రయత్నించగా గద్దర్ వచ్చి అడ్డుకున్నారు. ఇదిలాఉండగా అదే సంవత్సరం మార్చి నెలలో ప్రస్తుత గుమ్మడిదల్ల మండలం లక్ష్మాపూర్ గ్రామ పరిధిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు పీపుల్స్‌వార్ నక్సలైట్లు చనిపోయారు. వారిలో పీపుల్స్‌వార్ రాష్ట్ర కమిటీ నాయకుడు దామోదర్‌రెడ్డి ఉన్నారు. అక్కడికి గద్దర్ వచ్చి మృతదేహాలను వారి కుటుంబీకులకు అప్పగించారు.



జగదేవ్‌పూర్ ధూంధాంకు..

జగదేవ్‌పూర్(గజ్వేల్): గద్దర్‌కు జగదేవ్‌పూర్ ఉమ్మడి మండలంతో అనుబంధం ఉంది. చాలా గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఎర్రవల్లి, చేబర్తి, తిగుల్ గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ, ఆవిష్కరణల కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కొండపోచమ్మ ఆలయాన్ని సందర్శించి అమ్మవారిపై పాటలు పాడి హల్‌చల్ చేశారు. అలాగే తెలంగాణ రావాలని అమ్మవారికి ముడుపు కట్టారు. జగదేవ్‌పూర్‌లో తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన ధూంధాంకు హాజరై పాటలు పడారు.

హుస్నాబాద్ బహిరంగ సభలో..

హుస్నాబాద్‌రూరల్: ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతి హుస్నాబాద్ ప్రాంత ప్రజలను తీవ్రంగా కలచివేసింది. 1990 అప్పటి పీపుల్స్‌వార్ జిల్లా కార్యదర్శి సందె రాజమౌళి అలియాస్ ప్రసాద్, హుస్నాబాద్ దళనాయకుడు కొడముంజ ఎల్లయ్య అలియాస్ భూపతి ఆధ్వర్యంలో ఆసియాలోనే రెండో ఎత్తైన అమరవీరుల స్థూపం నిర్మించారు. అక్టోబర్ 25న ఆవిష్కరణకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. తహసీల్దార్ విద్యుత్‌శాఖ ఏఈ, మరో అధికారిని పీపుల్స్‌వార్ కిడ్నాప్ చేయడంతో స్థూపం ఆవిష్కరణకు సర్కార్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆవిష్కరణ అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో గద్దర్ పాటలతో పల్లె ప్రజలను చైతన్య పరిచాడు. మీర్జాపూర్‌లో గాయకుడు నేర్నాల కిశోర్ ఏర్పాటు చేసిన ధూం ధాంకు హాజరై పీపుల్స్‌వార్ సానుభూతిపరులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనేలా చైతన్యం తీసుకొచ్చారు.

గజ్వేల్ మట్టి పరిమళం



కొండ పోచమ్మ ఆలయంలో పూజలు

గజ్వేల్: గజ్వేల్ నియోజకవర్గం ఆది నుంచి ప్రజా ఉద్యమాలకు అడ్డా. కళలకు ప్రసిద్ధి అయిన ఈ ప్రాంతంలో గద్దర్ జన్మించాడు. తూప్రాన్‌లో పుట్టిన ఆయన పీడితుల గొంతుకగా మారి ప్రజా ఉద్యమాలకు బాసటగా నిలిచారు. 1978–80లో ప్రజ్ఞాపూర్‌కు చెందిన బీ.నర్సింగరావు నిర్మించిన 'మా భూమి' చిత్రంలో గద్దర్ పాడిన 'బండెనక బండి కట్టి... పదహారు బండ్లు కట్టి...ఏ బండ్లె పోతవ్ కొడుకో నైజాం సర్కారోడా' అప్పట్లో పెను సంచలనం సృష్టించింది. అప్పటికే నర్సింగరావు కుటుంబంతో స్నేహం కలిగి ఉన్న గద్దర్ తరచూ గజ్వేల్‌కు వస్తూ ఉండేవారు. 1986లో రాడికల్ విద్యార్థి సంఘం సభకు గద్దర్ హాజరయ్యారు. 1994లో గజ్వేల్ వేదికగా వర్కింగ్ జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో 'జనం–జర్నలిస్టులు' పేరుతో నిర్వహించిన భారీ సభలో పాల్గొని గద్దర్ పీడిత ప్రజల గొంతకయ్యారు. ఈ సభపై అప్పటి ప్రభుత్వం నిషేధం విధించినా...హైకోర్టును ఆశ్రయించి అనుమతి తెచ్చుకొని నిర్వహించారు. దీని తర్వాత కూడా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన ఎన్నో సభలో ఆయన పాల్గొని ఉద్యమ భావజాలన్ని, పోరాడేతత్వాన్ని విస్తరింపజేశారు.

తూప్రాన్‌కు ఎత్తిపోతల కోసం పట్టు

గద్దర్ తన జన్మనిచ్చిన గజ్వేల్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చారు. సాగునీటి సమస్యతో అల్లాడుతున్న ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని డిమాండ్ చేశారు. 2014లో టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత హల్దీ వాగును తూప్రాన్ పెద్దచెరువుతో అనుసంధానం చేసేలా ఎత్తిపోతల పథకం మంజూరు చేయాలని ప్రభుత్వానికి విన్నవించారు. మంత్రి హరీశ్‌రావు ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి రూ.3.61కోట్లు మంజూరు చేయించి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయించడమే కాకుండా గద్దర్ చేతుల మీదుగానే ప్రారంభింపజేశారు. తూప్రాన్ పట్టణంపై 'మై విలేజ్ ఆఫ్టర్ సిక్స్టీ ఇయర్స్' పేరుతో పుస్తక రచన చేశారు.

రైల్వే ప్రయాణికులకు అమృత్ సేవలు



జహీరాబాద్‌లో రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ బీబీపాటిల్, పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి తదితరులు

- వర్చువల్ ద్వారా పనులకు పీఎం మోదీ శంకుస్థాపన
- జహీరాబాద్‌లో ఎంపీ బీబీ పాటిల్..
- పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ, బీజేపీ నాయకులు

జహీరాబాద్: రైల్వే ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని ఎంపీ బీబీ పాటిల్, జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ తెలిపారు. ఆదివారం స్థానిక రైల్వే స్టేషన్‌లో అమృత్ పథకం కింద మంజూరైన రూ.24కోట్ల అభివృద్ధి పనులను ఎంపీ బీబీపాటిల్ ప్రారంభించారు. అంతకు ముందు ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ ద్వారా బటన్ నొక్కి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా రైల్వే స్టేషన్లను అభివృద్ధి పరిచి ఉత్తమ సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జహీరాబాద్ రైల్వేస్టేషన్‌కు కేటాయించిన నిధులతో త్వరలో పనులను చేపడతామన్నారు. బోధన్–బీదర్ రైల్వే లైన్, జహీరాబాద్ నుంచి సదాశివపేట, సంగారెడ్డి, పటాన్‌చెరుల మీదుగా సికింద్రాబాద్‌కు కొత్త రైల్వే లైన్ల ఏర్పాటు విషయమై రాష్ట్ర ప్రభుత్వం తరపున కోరామన్నారు. హైదరాబాద్–ముంబాయిల మధ్య జహీరాబాద్ మీదుగా బుల్లెట్ రైలును నడిపించే విషయమై ప్రతిపాదన ఉందని, ఇందుకు సంబంధించి డీపీఆర్ పనులు జరుగుతున్నాయని అన్నారు. అలాగే కొత్తగా ఏర్పాటవుతున్న నిమ్జ్ ప్రాజెక్టుకు సైతం బుల్లెట్ రైలు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం నరేంద్రమోదీ ప్రసంగాన్ని ఎల్‌ఈడీల ద్వారా ప్రదర్శించారు. సభికులు మోదీ ప్రసంగాన్ని ఆసక్తితో విన్నారు. కార్యక్రమంలో డీఆర్‌యూసీ మెంబర్ షేక్ ఫరీద్, జెడ్ఆర్‌యూసీ మెంబర్ కాశీనాథ్, డీసీసీబీ మాజీ చైర్మన్ ఎం.జైపాల్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, రైల్వే సీనియర్ డివిజనల్ ఇంజనీర్ కేకేపీ గుప్తా, అడిషనల్ డివిజనల్ ఇంజనీర్ భిక్షపతి, సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, ఆత్మ చైర్మన్ పెంటారెడ్డి, బీజేపీ నాయకులు మురళీ యాదవ్, రాంచందర్ రాజనర్సింహ, సుధీర్‌కుమార్, బీఆర్‌ఎస్ నేతలు పాల్గొన్నారు.

పరుగు సంబురం



హాఫ్ మారథాన్‌లో మాట్లాడుతున్న మంత్రి హరీశ్ రావు





పరుగు తీస్తున్న రన్నర్స్

అట్టహాసంగా హాఫ్ మారథాన్ రన్

- సిద్దిపేట రంగనాయక్ సాగర్ వేదికగా నిర్వహణ
- ప్రారంభించిన మంత్రి హరీశ్‌రావు
- ఐదు వేలకు పైగా పాల్గొన్న రన్నర్లు

సిద్దిపేటకమాన్, చిన్నకోడూర్(సిద్దిపేట): జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు సిద్దిపేట వేదిక అయిందని, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన పట్టణంలో హాఫ్ మారథాన్ రన్‌ను నిర్వహించడం సంతోషంగా ఉందని ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. జిల్లా పోలీసు శాఖ, రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నుంచి 21కే, రంగనాయక్ సాగర్ ప్రాజెక్ట్ పై 10కే, 5కే రన్ పోటీలను సీపీ శ్వేతతో కలిసి మంత్రి హరీశ్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. పెద్ద పెద్ద పట్టణాల్లో మాత్రమే జరిగే హాఫ్ మారథాన్ రన్ నేడు సిద్దిపేటలో నిర్వహించడం గొప్ప విషయమన్నారు. అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసుకున్నామని, రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్, వాలీబాల్, ఫుట్‌బాల్ పోటీల సెలెక్షన్స్‌తో పాటు జాతీయ స్థాయిలో హ్యాండ్ బాల్ పోటీలకు సిద్దిపేట వేదిక అయిందన్నారు. హాఫ్ మారథాన్‌లో 5వేల మందికి పైగా పాల్గొనడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. ప్రతీ ఏటా ఆగస్టు 6న సిద్దిపేటలో ఈ రన్‌ను నిర్వహిస్తామని మంత్రి ప్రకటించారు. ఈ రన్‌లో ఎక్కడా కూడా ప్లాస్టిక్ వినియోగించలేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నుంచి 100కే రన్ చేసిన శ్రీకాంత్‌ను, హైదరాబాద్ నుంచి 100కిలో మీటర్ల సైక్లింగ్ చేస్తూ సిద్దిపేటకు వచ్చిన డాక్టర్ నాగలక్ష్మిని మంత్రి సన్మానించి, రన్‌లో పాల్గొన్న విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ రన్‌కు నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రతినిధులు సీఎస్‌ఆర్, యూనియన్ బ్యాంక్ వారు సహకారం అందించినట్లు తెలిపారు. ఒక కాలు లేకున్నా ఆర్యా, పవన్ హైదరాబాద్ నుంచి సిద్దిపేటకు సైక్లింగ్ చేస్తూ రాగా, 21కే విభాగంలో రెండు కళ్లు కనబడని ఒక అంధుడు మహిళ సహకారంతో రన్‌ను పూర్తి చేశాడు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ఒక్కో మొక్క పంపిణీ చేశారు. ప్రాజెక్ట్ వద్ద ఏర్పాటు చేసిన స్టేజీపై సీపీ, అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్‌తో పాటు ప్రముఖులు చేసిన జుంబా డ్యాన్స్ ఆకట్టుకుంది. అనంతరం జిల్లాకు కేటాయించిన పదిహేను 108 అంబులెన్స్‌లను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ రఘురాం, న్యాయమూర్తులు భవాని, మిలింద్‌కాంబ్లి, చందన, జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మచ్చ విజిత, ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, మాణిక్యరెడ్డి, పాల సాయిరాం, డీఎంహెచ్‌ఓ కాశీనాథ్, రన్నర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాజు, అధికారులు పాల్గొన్నారు.

పేదల నడ్డి విరుస్తున్న కేంద్రం

- మోదీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడదాం: ఏఐటీయూసీ

కొండాపూర్(సంగారెడ్డి): క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ప్రసాద్‌లు పిలుపునిచ్చారు. తొమ్మిదేళ్ల మోదీ ప్రభుత్వ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఈ నెల 9, 10 తేదీల్లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మహాపడావ్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఆదివారం సంగారెడ్డిలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు అమ్మేస్తోందని మండిపడ్డారు. డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచిందన్నారు. కార్మిక సంక్షేమం కోసం గతంలో చేసిన తీర్మానాలన్నీ చిత్తు కాగితాలుగా మారిపోతున్నాయన్నారు. మోదీ విధానాలకు వ్యతిరేకంగా సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట జరిగే మహాపడావ్ కార్యక్రమంలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు పాల్గొన్నారు .



కొండాపూర్ (సంగారెడ్డి): జయ శంకర్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న తారా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి

తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి వేడుకలు ఆదివారం జిల్లాలో ఘనంగా జరిగాయి. ఊరూరా ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. జయ శంకర్ సార్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా వక్తలు పిలుపునిచ్చారు.

అంగన్‌వాడీలకు కొత్త హంగులు



- ఐసీడీఎస్ పరిధిలో నర్సాపూర్‌కు 5 మోడల్ కేంద్రాలు
- సిద్ధమైన రెడ్డిపల్లి
- మిగతా గ్రామాల్లో కొనసాగుతున్న పనులు
- ఆహ్లాదకర వాతావరణంలో అందనున్న విద్య
- నేడు ప్రారంభించనున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతారెడ్డి, కలెక్టర్

ప్రభుత్వం అంగన్‌వాడీల్లో సౌకర్యాల కల్పనకు ఆధునీకరణపై దృష్టి సారించింది. అందులో భాగంగా ఆహ్లాదకర వాతావరణంలో విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటోంది. మండలకేంద్రంలో ప్రస్తుతం రెడ్డిపల్లి కేంద్రం ప్రారంభానికి సిద్ధమైంది.

నర్సాపూర్‌రూరల్: ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి మాతా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నర్సాపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అరు మోడల్ అంగన్‌వాడీలను మంజూరు చేసింది. మండలంలో జక్కపల్లి, తుజాల్‌పూర్, చిన్నచింతకుంట, నర్సాపూర్ పట్టణంలో 4వ, రెడ్డిపల్లిల్లో మంజూరయ్యాయి. అందులో రెడ్డిపల్లి మోడల్ అంగన్‌వాడీ పనులు పూర్తయ్యాయి. మిగతా గ్రామాల్లో పనులు జరుగుతున్నాయి.

ఒక్కో కేంద్రానికి నిధులు మంజూరు

కంపెనీ సోషల్ రెస్పాండ్ ఫండ్ కింద ఒక్కో కేంద్రానికి రూ.3.5 లక్షలు మంజూరు చేసింది. దీంతో అంగన్‌వాడీలు చిన్నచిన్న రిపేర్లతోపాటు ఆట వస్తువులు, యాక్టివిటీ పరికరాల కొనుగోలు, విద్యుత్ సౌకర్యం, తాగునీటి వసతి టాయిలెట్స్ మరమ్మతు ఇతర పనులు చేయిస్తున్నారు. కుర్చీలు, బల్లలు, అక్షరాలు నేర్చుకునే పరికరాలు, గోడలపై పెయింటింగ్, టీవీలను ఏర్పాటు చేస్తున్నారు. అంగన్‌వాడీల వద్ద పిల్లలకు ఆహ్లాదకరమైన వాతవరణం నెలకొల్పుతున్నారు. పిల్లలు సైతం ఉత్సాహంగా కేంద్రానికి వచ్చేందుకు ఇష్టపడనున్నారు.

నేడు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం

రెడ్డిపల్లి మోడల్ అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణం పూర్తయింది. నేడు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, కలెక్టర్ రాజర్షిషా చేతులమీదుగా ప్రారంభం కానుంది.



అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు కోసం ఆటవస్తువులు

చిన్నారులు ఉత్సాహంగా వస్తారు



రెడ్డిపల్లిలో పనులు పూర్తయ్యాయి. మిగతా చోట్ల పనులు జరుగుతున్నాయి. మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలలో అన్నిరకాల సౌకర్యాలు కల్పించాం. పిల్లలు ఉత్సాహంగా కేంద్రాలకు వస్తారు. గర్భిణి, బాలింత, పిల్లలకు నాణ్యమైన భోజనం అందిస్తాం.

– హేమభార్గవి, సీడీపీఓ. నర్సాపూర్

అన్ని వసతులు కల్పించారు



రెడ్డిపల్లి మోడల్ అంగన్‌వాడీలో అన్ని రకాల వసతులు కల్పించారు. గతంలో ఉన్నదానికి భిన్నంగా అందంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. పిల్లలకు కుర్చీలు, బల్లలు, గోడపై అక్షరాలు, బొమ్మలు వేయించారు. పిల్లలు బొమ్మలు చూస్తూ చదువుకుంటారు.

– హేమలత, అంగన్‌వాడీ టీచర్ రెడ్డిపల్లి



క్లుప్తంగా

వాట్సాప్‌లో సూసైడ్ నోట్ పంపి..

- డాక్టర్ అదృశ్యం

సంగారెడ్డి టౌన్: డాక్టర్ అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన మండల పరిధిలోని ఎమ్ఎన్ఆర్ వద్ద చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో చిన్నపిల్లలు డాక్టర్ గోకుల్ నాథ(27) ఎమ్ఎన్ఆర్ వద్ద ఉన్న ఆశీష్ బాయ్స్ హాస్టల్‌లో ఉండేవాడు. రోజులాగే హాస్టల్ నుంచి రాత్రి 8 గంటల సమయంలో బయలుదేరాడు. తెల్లవారుజాము 4.30 సమయంలో తండ్రి మురుగన్.. హాస్టల్ వార్డెన్ నర్సింగరావుకు ఫోన్ చేశాడు. వెంటనే వాట్సాప్‌లో సూసైడ్ నోట్ రాసి పంపి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడని నర్సింగరావు తెలిపారు. అతడి కోసం ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో రూరల్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

మొక్కజొన్న పైరులో కోతుల హల్‌చల్



విరిచేసిన కంకులు చూపుతున్న గ్రామస్తులు

చేగుంట(తూప్రాన్): మొక్కజొన్న పైరులో కోతులు హల్‌చల్ చేశాయి. మండలంలోని చందాయిపేటకు చెందిన గొండస్వామి 2 ఎకరాలు కౌలుకు తీసుకొని మొక్కజొన్న పంట సాగు చేశాడు. 20 రోజుల్లో మొక్కజొన్న పొత్తులు అమ్మకానికి వచ్చే దశలో ఉన్నాయి. ఆదివారం కోతుల గుంపు మొక్కజొన్న చేనులోని కంకులను ధ్వంసం చేశాయి. విషయం తెలుసుకున్న ఉపసర్పంచ్‌తో పాటు రైతులు చేనును పరిశీలించారు. 50 వేలు నష్టపోయినట్లు బాధితుడు స్వామి తెలిపారు.

క్రేన్ ఢీకొని యువకుడి మృతి

పటాన్‌చెరుటౌన్: నడుచుకుంటూ వెళుతున్న యువకుడిని క్రేన్ ఢీకొట్టగా మృతిచెందాడు. ఈ సంఘటన అమీన్‌పూర్ పీఎస్‌పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ ఈవీ రమణ కథనం ప్రకారం... నర్రెగూడెం ఇందిరమ్మ కాలనీకి చెందిన గంగమ్మ పెద్ద కుమారుడు రమేశ్(20) కూలీ పని చేసుకునేవాడు. శనివారం రాత్రి నవ్య రోడ్డు మీద నడుచుకుంటూ వస్తుండగా క్రేన్ ఢీ కొట్టింది. ఈ ఘటనలో తీవ్రగాయాలైన రమేశ్‌ను చికిత్స కోసం పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. అతడి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పతికి తరలించారు.

గల్లంతైన వ్యక్తి.. శవమై ప్రత్యక్షం



ఆనంద్

హత్నూర(సంగారెడ్డి): నీట మునిగి గల్లంతైన పశువుల కాపరి ఆదివారం విగతజీవిగా కనిపించాడు. ఈ సంఘటన మండల పరిధిలోని చింతలచెరువులో ఆదివారం ఆలస్యంగా వెలుగుచూసింది. గ్రామానికి చెందిన ఆనంద్ (26) తన వద్ద ఉన్న గేదెలను మేపుకునేవాడు. శనివారం కూడా గ్రామశివారులోకి మేత కోసం తోలుకెళ్లాడు. సాయంత్రం జల్లికుంటలోకి దిగి, చీకటి కావస్తున్నా అవి బయటికి రాకపోవడంతో ఆనంద్ దిగాడు. ఒడ్డుకు తోలుతుండగా ప్రమాదవశాత్తు లోతు తెలియక మునిగి గల్లంతయ్యాడు. సాయంత్రానికి మూగజీవాలు ఇంటికి రాగా, అతను రాలేదు. కుటుంబీకులు వెతుకుతుండగా జల్లికుంట కట్టపై దుస్తులు, చెప్పులను గుర్తించారు. జల్లికుంటలో గాలించగా ఆచూకీ లభించలేదు. ఆదివారం ఉదయం గజ ఈతగాళ్లు ముమ్మరంగా గాలిస్తే మృతదేహం లభ్యమైంది.

ఆయుధాలతో దొంగల హల్‌చల్



సీసీఫుటేజ్‌లో నమోదైన దొంగ కదలిక

అమీన్‌పూర్‌లో మూడిళ్లల్లో చోరీ



పటాన్‌చెరుటౌన్: తాళం వేసిన మూడిళ్లల్లో దొంగలు పడ్డారు. బంగారం, నగదు దోచుకెళ్లారు. ఈ సంఘటన అమీన్‌పూర్‌లో పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... ప్రణీత్ ప్రణవ్ పనోరమ కాలనీకి చెందిన స్వప్న ఉద్యోగం రీత్యా దుండిగల్‌లో ఉంటోంది. ఇక్కడకు అప్పుడప్పుడు వస్తోంది. ఆమె ఇంటికి తాళం వేయగా బాత్‌రూం వెంటిలేటర్ అద్దాలు తొలగించి లోపలికి ప్రవేశించారు. బీరువా పగలగొట్టి అందులోని 10 తులాల బంగారం, రూ. 5వేల నగదు ఎత్తుకెళ్లారు. అలాగే వెంకట్‌రావుకు చెందిన ఇంటి తాళం బ్యాట్‌తో పగలగొట్టి, లోపలికి చొరబడి రూ.5 వేలు నగదు, అర తులం రింగు ఎత్తుకెళ్లారని వెంకట్‌రావు కూతురు తెలిపింది. ఆయన గత నెల అమెరికాలో ఉంటున్న కొడుకు వద్దకు వెళ్లాడు. ఇంకో గృహంలో ఏమీపోలేదు. సమాచారం అందుకున్న పటాన్‌చెరు డీఎస్పీ పురుషోత్తం రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూజ్ బృందం వివరాలు సేకరించింది. ఆయుధాలతో దొంగలు సంచరించిన దృశ్యాలు సీసీ ఫుటేజ్‌లో నమోదయ్యాయి.

పోలీస్‌స్టేషన్‌లో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

- భార్య కాపురానికి రావడం లేదని ఫిర్యాదుకు వెళ్లి..
- నర్సాపూర్‌లో ఘటన

నర్సాపూర్ : పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు నివ్వడానికి వెళ్లిన వ్యక్తి గదిలోకి వెళ్లి ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టాడు. ఈ ఘటన నర్సాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం జరిగింది. తెలిసిన వివరాల ప్రకారం.. మండలంలోని మంతూర్‌కు చెందిన కుమార్‌గౌడ్ భార్య అరుణ కాపురానికి రావడం లేదని పిటిషన్ ఇచ్చేందుకు స్టేషన్‌కెళ్లాడు. పోలీసులు పట్టించుకోవడం లేదన్న నెపంతో అతను స్టేషన్‌లోని ఓ గదిలోకి వెళ్లి ఉరి వేసుకునేందుకు ప్రయత్నించాడు. వెంటనే తేరుకున్న పోలీసులు అడ్డుతగిలి, బయటకు తీసుకొచ్చి, స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స చేయించినట్లు తెలిసింది. అనంతరం అతడిని ఇంటికి పంపినట్లు సమాచారం.



నర్సాపూర్ పోలీస్ స్టేషన్

కేసు నమోదు చేశాం : ఎస్ఐ శివకుమార్

పోలీసులను బెదిరించేలా వ్యవహరించడంతో పాటు విధులకు ఆటంకం కలిగించడం, ఆత్మహత్యకు యత్నించడం చేసిన కుమార్‌గౌడ్‌పై కేసు నమోదు చేశాం. కుమార్‌గౌడ్ భార్య అరుణకు గతంలో కౌన్సెలింగ్ ఇచ్చాం. అతను సంసారాన్ని పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ కాపురానికి రానని తేల్చి చెప్పింది. కాగా ఆదివారం అతను స్టేషన్‌కు వచ్చినప్పుడు పోలీసులు మాట్లాడగా భార్య కాపురానికి రావడం లేదన్న విషయం చెప్పాడు. తర్వాత మాట్లాడతామని జవాబునిచ్చారు. విధులకు ఆటంకం కలిగించడంతోపాటు పోలీసులను బెదిరించేలా వ్యవరించాడు. ఆత్మహత్యాయత్నం చేసినందుకు కేసు నమోదు చేశాం.

ముగ్గురి బలవన్మరణం

వేర్వేరుచోట్ల ముగ్గురు బలవన్మరణానికి పాల్పడ్డారు. హత్నూరలో ఉరేసుకొని ఒకరు, కోహెదరూరల్‌లో మనస్తాపంతో మహిళ, జిన్నారంలో మతిస్థిమితం సరిగా లేని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డారు.



రుక్మిష్

హత్నూర(సంగారెడ్డి): రైతు పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన మండల పరిధిలోని నవాబుపేటలో శనివారం రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన మంగలి రుక్మిష్ (36) వ్యవసాయం చేసుకునేవాడు. తనకున్న భూమితోపాటు 10 ఎకరాలు కౌలుకు తీసుకున్నాడు. అప్పులు చేసి పత్తి, వరి పంటలు వేశాడు. ఇటీవల వరి కోత మిషన్ కూడా కొన్నాడు. ఆశించిన స్థాయిలో దిగుబడి రాలేదు. అప్పులు ఎలా తీర్చాలో తెలియక కొన్ని రోజులుగా తీవ్ర మనోవేదన గురయ్యాడు. శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. నురుగులు కక్కుతుండగా గమనించిన ఇరుగుపొరుగు పొలంలో ఉన్న భార్యకు విషయం చెప్పారు. హుటాహుటిన భార్య కావేరి చేరుకొని గ్రామస్తుల సాయంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించింది. అక్కడ అతను చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసును ఏఎస్ఐ దుర్గయ్య దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ ...

కోహెదరూరల్(హుస్నాబాద్): కుటుంబకలహాలతో మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన మండలంలోని పోరెడ్డిపల్లిలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బండి బాలవ్వ(55) కుటుంబంలో కొన్ని రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. మనస్తాపం చెందిన ఆమె ఇంటి సమీపంలోని బావిలోకి దూకి సాయంత్రం ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మానసిక స్థితి సరిగా లేని వ్యక్తి..



ప్రభాకర్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): మానసికస్థితి సరిగా లేక వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన జిన్నారం గ్రామశివారులో చోటుచేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన అంతిరెడ్డిగారి ప్రభాకర్‌రెడ్డి (60) 2 రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమయ్యాడు. ఆదివారం గ్రామ శివారులో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబీకులు తెలిపారు. ఈ విషయమై ఎలాంటి ఫిర్యాదులు అందలేదని పోలీసులు తెలిపారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

హుస్నాబాద్ రూరల్: తొమ్మిదేళ్ల పాలనలో కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంలో ప్రసంగించారు.ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించడానికి ఇంటింటికీ సీపీఐ నినాదంతో పల్లెలకు పోవాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన ఇందుర్తి మాజీ ఎమ్మెల్యే దేశిని చినమల్లయ్య కాంస్య విగ్రహం హుస్నాబాద్‌లో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. 2వ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించి ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని అన్నారు. పారిశుధ్య కార్మికులకు ఒక్కొక్కరికీ రూ.8వేల వేతనం ఇస్తున్నామని శాసనసభలో చెబుతున్నారు గానీ, గ్రామాల్లో వారికి కనీసం రూ.5వేలు కూడా అందడంలేదని ఆరోపించారు. వారి శ్రమను గుర్తించి పనికి తగిన వేతనం అందించాలన్నారు. ధరణి పోర్టల్‌లో నెలకొన్న సమస్యలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని, వాటి పరిష్కార మార్గం చూపించాలని డిమాండ్ చేశారు.

ఎస్సెస్ ఫలితాల్లో భార్గవగౌడ్ ప్రతిభ

దుబ్బాక: పట్టణానికి చెందిన ఐరేని శ్రీనివాస్ గౌడ్, లక్ష్మి దంపతుల కుమారుడు ఐరేని అగస్త్య భార్గవ గౌడ్ ఆదివారం విడుదల చేసిన ఎస్సెస్ తుది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాడు. ఇందులో 249 మార్కులు సాధించాడు. గత సంవత్సరం జరిగిన లా సెట్ ప్రవేశ పరీక్షలో స్టేట్ 45వ ర్యాంక్ సాధించాడు. ప్రస్తుతం ఉస్మానియా వర్సిటీలో లా మొదటి సంవత్సరం చదువుతున్నాడు.

బిడ్డకు తల్లిపాలే అమృతం

చేర్యాల(సిద్దిపేట): పసికందులకు.. తల్లిపాలకు మించిన ఔషధ లేదని వైద్యుడు మహేష్ రెడ్డి అన్నారు. పట్టణంలో వెంకటసాయి ఆస్పత్రి వైద్యులు చెరుకు శ్రీనివాస్, దీపాంజలి ఆధ్వర్యంలో ఆదివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు న్యూట్రీషన్ కిట్లు, ఫ్రూట్స్, డ్రైఫ్రూట్స్, పౌష్టికాహారాన్ని అందజేశారు. అనంతరం మహేష్‌రెడ్డి మాట్లాడుతూ, పుట్టిన ప్రతి బిడ్డకూ తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. అప్పుడే తల్లీబిడ్డలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు. తల్లిపాలను పుట్టిన గంటలోపు బిడ్డకు పట్టించాలని సూచించారు. అపోహలు వీడి తల్లి పాలు ఇవ్వాలని సూచించారు.

ఆరు నెలల వరకు తల్లిపాలను పట్టించడం ఎంతైనా అవసరమన్నారు. కార్యక్రమంలో వైద్యుడు చంద్రప్రకాష్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు ముస్తాల బాల్‌నర్సయ్య, తిరుపతిరెడ్డి, లక్ష్మణ్ ,రమేష్, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిరుత దాడిలో మేక మృతి



రామాయంపేట(మెదక్): మండలంలోని కాట్రియాల అటవీప్రాంతంలో ఆదివారం చిరుత దాడిలో మేక మృత్యువాత పడింది. తెలిసిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రమేశ్‌నాయక్ తన మేకలను మేత కోసం అటవీ ప్రాంతానికి తరలించారు. మందపై చిరుత దాడి చేయగా ఒక మేక మృత్యువాత పడింది. భయాందోళనకు గురైన మేకలు తలో దిక్కుకు పరుగులు తీశాయి.

గద్దరన్న యాదిలో..



సోదరుడు నర్సింగరావు అంత్యక్రియల్లో గద్దర్ (ఫైల్)



మనమళ్లతో గద్దర్ (ఫైల్)



గద్దర్ అన్నయ్య నర్సింగరావుతో (ఫైల్)

వేర్వేరు చోట్ల ముగ్గురి మృతి

వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతిచెందారు. జిన్నారం, రామాయంపేట, మనోహరాబాద్‌ల్లో ఈ ఘటనలు చోటుచేసుకున్నాయి.

అదుపు తప్పిన ట్యాంకర్.. డ్రైవర్ మృతి



తివారీ

జిన్నారం(పటాన్‌చెరు): వేగం నియంత్రణ కోల్పోయి వాటర్ ట్యాంకర్ కమాన్‌ను ఢీకొట్టగా డ్రైవర్ మృతిచెందాడు. ఈ ఘటన మండలంలోని గడ్డపోతారంలో ఆదివారం జరిగింది. బొల్లారం సీఐ నయీముద్దీన్ కథనం ప్రకారం.. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం బందా జిల్లా వశిష్టాహపూర్వకు చెందిన ప్రేమ్‌చంద్ర తివారీ(28) కిష్టాయిపల్లిలో నివాసం ఉండేవాడు. 4 నెలల నుంచి వాటర్ ట్యాంకర్ నడుపుతున్నాడు. ఎప్పటిలా వాహనం నడుపుతుండగా గాలిపోచమ్మ దేవాలయ మలుపు వద్ద వేగాన్ని నియంత్రించకపోవడంతో అదుపుతప్పి దేవాలయ కమాన్‌కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తలకు తీవ్రగాయమైన ప్రేమచంద్ తివారీని ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతను మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి సోదరుడు రోహిత్ తివారీ ఫిర్యాదు మేరకు సీఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నుజ్జునుజ్జయిన కారు ...

- వెనుక నుంచి కంటైనర్ ఢీ
- ముందున్న లారీ కిందకు దూసుకెళ్లి..
- తప్పిన పెను ప్రమాదం



నుజ్జునుజ్జయిన కారు

పటాన్‌చెరుటౌన్: కారును వెనుక నుంచి కంటైనర్ ఢీకొనగా ముందున్న రెడీమిక్స్ లారీ కిందకు దూసుకెళ్లి నుజ్జునుజ్జయింది. ఈ ఘటన ముత్తంగి వద్ద చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... చందానగర్‌కు చెందిన వేణుగోపాల్ కుటుంబసభ్యులతో కలిసి తన కారులో పటాన్‌చెరు మండలంలోని రుద్రారంలో ఉన్న ప్లాట్ చూసి తిరిగొస్తుండగా ముత్తంగి సమీపంలో వాహనాలన్ని నెమ్మదించాయి. కారు కూడా నెమ్మదించగా వెనుక నుంచి కంటైనర్ లారీ ఢీకొట్టగా ముందు వెళ్తున్న రెడీమిక్స్ లారీ కిందకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో వాహనం నుజ్జునుజ్జయింది. ప్రమాదం నుంచి ఐదుగురు క్షేమంగా బయటపడ్డారు. దీంతో పెనుప్రమాదం తప్పింది.

ఎంబీఏ ఫైనలియర్ విద్యార్థి..

- ములుగు జిల్లాలో రోడ్డు ప్రమాదం



రాంబాబు

రామాయంపేట(మెదక్): ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలానికి చెందిన విద్యార్థి మృతిచెందాడు. తెలిసిన వివరాల ప్రకారం.. మండలంలోని బాపనయ్య తండాకు చెందిన ఎంబీఏ ఫైనల్ ఇయర్ విద్యార్థి బుక్యా రాంబాబు(24) ములుగులో ఉంటున్న తన బంధువుల వద్దకు వెళ్లాడు. ఆదివారం అక్కడ స్థానికంగా బైక్‌పై వెళుతుండగా లారీ ఢీకొని అక్కడిక్కడే మృతిచెందాడని తండావాసులు తెలిపారు.

మార్కెట్‌కు వెళ్లొస్తుండగా...

- బైక్, బస్సు ఢీకొని భర్త మృతి,
- భార్యకు తీవ్రగాయాలు

మనోహరాబాద్(తూప్రాన్): బైక్, బస్సు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతిచెందాడు. మరొకరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని ముప్పిరెడ్డిపల్లికి చెందిన చాకలి రమేష్(45), మంజుల భార్యాభర్తలు. కాళ్ళకల్‌లో మార్కెట్‌కు వెళ్లి బైక్‌పై తిరిగొస్తున్నారు. కూచారం శివారులో జాతీయ రహదారి–44పై రోడ్ క్రాస్ చేస్తుండగా, మేడ్చల్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొన్నాయి. ఈ ఘటనలో రమేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. మంజులకు తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం మేడ్చల్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు. మృతుడికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

డివైడర్ దాటి.. బైక్‌ను ఢీకొట్టి..

- మహీంద్ర గూడ్స్ వాహనం బీభత్సం
- వ్యక్తి మృతి, డ్రైవర్‌తో సహా ముగ్గురికి గాయాలు



ప్రమాద స్థలంలో..



సిద్ధరామ్‌లు



గాయపడ్డ సుష్మిత

రామాయంపేట(మెదక్): ఓ వాహనం అదుపు తప్పి డివైడర్ దాటి కుడి వైపు వెళ్తున్న బైక్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందారు. డ్రైవర్ సహా ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ ఘటన పట్టణంలోని శివారులో జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కామారెడ్డి జిల్లా బిక్కనూరుకు చెందిన బల్యాల సిద్ధరామ్‌లు (48), భార్య మాధవి, కూతురు సుస్మిత బైక్‌పై రామాయంపేట వైపు వస్తున్నారు. బీసీ కాలనీ వద్ద జాతీయ రహదారిపై కామారెడ్డి వైపు వెళ్తున్న మహీంద్ర గూడ్స్ వాహనం అదుపుతప్పి డివైడర్‌పై నుంచి కుడి వైపు దూసుకెళ్లి బైక్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలైన సిద్ధరామ్‌ను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడి చికిత్సపొందుతూ మృతిచెందాడు. మాధవి, సుస్మిత, మహీంద్రా గూడ్స్ వాహన డ్రైవర్ బల్యాల నవీన్ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అయితే యాదృశ్చికంగా సిద్ధరామ్‌లు, నవీన్ ఇద్దరూ బావ, బావమరుదులు అవుతారని తెలిసింది. కేసును ఎస్ఐ రంజిత్ దర్యాప్తు చేస్తున్నారు.